

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 7, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 23737.75 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 71.712టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 12650, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.719 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం





**కోవూరు, నవంబర్ 7 ప్రభాతవార్త** : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలం కారణంగా గత నాలుగు దశాబ్దాలకు పైగా పటిష్టంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు సమీపంలోని వీపీఆర్ అతిథి గృహంలో శుక్రవారం సాయంత్రం కోవూరు మండలానికి సంబంధించి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టం వారి శ్రమతో నేటికీ బలిష్టంగా నిలబడి ఉందన్నారు. పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను మరిచిపోయే ప్రసక్తే లేదన్నారు. పార్టీ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు కార్యకర్తలు, నాయకులు సమన్వయం చేసుకుని ముందుకు సాగడం వలనే ఒక ప్రాంతీయ పార్టీ దశాబ్దాల తరబడి రాష్ట్రంలో వేళ్లూరుకుని ఉన్న కాంగ్రెస్ పార్టీని తునాతునకలు చేసిందన్నారు. కార్యకర్తలు కానీ, ప్రజలు కానీ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ ఇంటి తులుపులు ఎప్పుడూ తెరచే ఉంటాయన్నారు. గత 18 నెలల్లో నేతలు కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ 1983 నుంచి పార్టీ నమ్ముకున్న క్యాడర్‌ను ఎక్కడికి పోనివ్వకుండా ముందుకు సాగుతున్నామన్నారు. ఎక్కడైనా తప్పులు జరిగి ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని సరిదిద్దుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల శుక్రవారం రోజు ప్రతి మండలంలో ప్రజా దర్బార్ నిర్వహించి కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానన్నారు.

**పాలకురాలిని కాదు.. సేవకురాలిని**

తాను ఎన్నికల్లో నిలబడినప్పుడు నుంచి ఇప్పటివరకు ఒకే మాట చెబుతున్నానని, తాను పాలకురాలిని కాదని.. మీ సేవకురాలిని అని మరోసారి గట్టిగా తెలియజేశారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పామని, ప్రస్తుతం కోవూరు , బుచ్చి, ఇందుకూరుపేట మండలాల్లో సిద్ధం అవుతున్నాయని, త్వరలో వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిపక్ష పార్టీ తమ ఉనికిని కాపాడుకునేందుకు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుందన్నారు. ఇటీవల కురిసిన మొంథా తుపాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ చేనేతలకు మత్స్యకారులను ఆదుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మత్స్యకార భరోసా కింద 10 వేలు మాత్రమే ఇస్తే ఈ ప్రభుత్వంలో 20 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. యూరియా విషయంలో ప్రతిపక్ష పార్టీ మొసలి కన్నీరు కారుస్తుందని, సన్న, చిన్న కారు రైతులకు యూరియా అందాలనే కార్డుల సిస్టమ్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పీ-4పై అర్థం తెలియక ప్రతిపక్షం విమర్శలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మదిలో నుంచి వచ్చిన ఈ పీ-4 రానున్న రోజుల్లో ఒక విప్లవాన్ని సృష్టిందన్నారు. ప్రతిపక్షం చేసే కువిమర్శలను తిప్పి కొట్టేలా పార్టీ క్యాడర్ అన్ని విధాల సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన ఛైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, సర్పంచ్‌లు, విజయ, అమరావతి, మాజీ ఎంపీపీ రమణమ్మ, ఉమా, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు సుధాకర్, బాల రవి, నాటకరాణి వెంకట్, సుబ్బానాయుడు, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, గుత్తికొండ వెంకయ్య, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కార్తీక వన సమారాధన పోస్టర్ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త** : కావలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగు కార్తీక వన సమారాధన కార్యక్రమం పోస్టర్ ను దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుక్ర వారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది.ఈనెల 16వ తేదీ ఆదివారం బోగోలు మండలం మంగమూరు జంక్షన్ పక్కన వనమిత్ర ప్రాంగణంలో జరిగే కావలి ఆర్యవైశ్య సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమానికి విచ్చేయవలసినదిగా ఎమ్మెల్యే దగుమాటిని కావలి ఆర్య వైశ్య నేతలు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తట్టవర్తి రమేష్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టవర్తి వాసు, ఆర్యవైశ్య నేతలు గాదంశెట్టి మధు, ఒడుగంటి సురేష్, సునీల్ ఇతర ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- వృద్ధులు, దివ్యాంగులు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు
- కలెక్టరేట్‌లో లిఫ్ట్‌ను ప్రారంభించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 7, ప్రభాతవార్త** : కలెక్టరేట్‌కు నిత్యం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతనంగా నిర్మించిన లిఫ్ట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లిఫ్ట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. కలెక్టర్ ఛాంబర్ మొదటి అంతస్తులో ఉండడం వల్ల చాలామంది తనను కలిసేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. వారందరి కోసమే మంచి ఆలోచనతో ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 60 ఏళ్ల దాటిన వృద్ధులు, అనారోగ్య కారణాలతో మెట్లు ఎక్కలేక ఇబ్బందులుపడుతున్న ప్రజలు, ఉద్యోగులకు ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో అత్యాధునిక టెక్నాలజీతో ప్రజలకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చి కలెక్టరేట్‌ను మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. డిఆర్‌వో విజయకుమార్, ఏవో తుమ్మా విజయకుమార్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సిబ్బందితో వారాంతపు సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 7,ప్రభాతవార్త** : నగరపాలక సంస్థ కమిషనర్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవన యజమానులు నిర్దేశించిన ప్లాను ప్రకారం కట్టుకునేలా జరిగేలా సిబ్బంది అందరు చర్యలు తీసుకోవాలని, అలాగే భవన నిర్మాణం జరుగు సందర్భంలో పిల్లర్ శలోనే గుర్తించి తదుపరి చర్యలు తీసుకొని వలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్లానింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆదాయ వనరులు పెరిగేల, అలాగే అనుమతుల ప్రకారం నిర్మాణం జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఉదయం జరిగిన ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 19 సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కారాలను అందజేశారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారం పై ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఓపెన్ ఫోరం కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథ రావు, ఏసీపీలు, టీపీబీవోలు, వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గేయం వందేమాతరం

- దేశ చరిత్రలో వందేమాతరానికి ప్రత్యేక స్థానం
- వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గీతాలాపన
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 7, ప్రభాతవార్త** : స్వాతంత్ర్య సంగ్రామంలో భారతీయులను ఏక తాటిపైకి తీసుకొచ్చి స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహోన్నత దేశభక్తి గేయం వందేమాతరం అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వందేమాతరం గేయం ఔన్నత్యాన్ని కీర్తించారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అధికారులు, సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం దేశభక్తి గేయాన్ని ఆలపించి ఆ గేయం గొప్పతనాన్ని, కీర్తిని మరోసారి గుర్తుకు తెచ్చుకుంటున్నట్లు చెప్పారు. వందేమాతరం గేయం భారతదేశ చరిత్రలో ఒక దృఢమైన మైలురాయిగా కలెక్టర్ చెప్పారు. యావత్ భారతజాతిని సంఘటితం చేసి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో వందేమాతరం గీతం కీలక భూమిక పోషించిందన్నారు. సమాజంలో నేటికీ ఈ వందేమాతరం స్ఫూర్తి అవసరమన్న కలెక్టర్, మతాలు వేరైనా, భాషలు వేరైనా మొదట మనమంతా భారతీయులమనే విషయాన్ని గ్రహించి, అందరూ ఐకమత్యంగా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. వందేమాతరం గీతాలాపన అనంతరం జిల్లా కలెక్టర్ సిబ్బంది అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో విజయకుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి తుమ్మా విజయకుమార్, మత్స్యశాఖ జేడి శాంతి, ఐఅండ్‌పిఆర్ డిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఇ శివశంకర్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైభవంగా రుద్రహోమం, శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి లక్ష కుంకుమార్చన

- రెండో రోజు ఘనంగా ప్రారంభమైన కార్తీక మాస లక్ష దీపోత్సవం
- వేద మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన విశేష రుద్రహోమం
- 108 దంపతులచే శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి లక్ష కుంకుమార్చన
- పూజల్లో పాల్గొన్న భక్తులు, తీర్థ ప్రసాదాలు అందజేత



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఉదయం విశేష రుద్రహోమం, 108 దంపతులచే శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వీఆర్ కళాశాల మైదానంలోని లక్ష దీపోత్సవం ప్రాంగణానికి చేరుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. అనంతరం యాగశాలలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష రుద్రహోమం నిర్వహించారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో 108 దంపతులచే శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కార్తీకమాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయ సారధి, టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల్లోని చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించండి - ఐసిడిఎస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 7, ప్రభాతవార్త** : అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో చేపడుతున్న పలు కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషణ అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సిడిపివోలు, సూపర్‌వైజర్లు ఒక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రతి చిన్నారిపై వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా బరువు, ఎత్తు నమోదు చేయాలన్నారు. చిన్నారుల వయస్సు తగ్గ ఎత్తు, బరువు ఉండేలా చూడాలన్నారు. బలహీనంగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారి తల్లిదండ్రులను కలిసి మాట్లాడాలని, వైద్యులను తీసుకెళ్లి చూపించాలన్నారు. మనం చేసే పని పట్ల నిబద్ధత ఉండాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.

**ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా ఊరుకోనే ప్రసక్తే లేదు**

మహిళలు, చిన్నారుల పట్ల లైంగిక వేధింపులు, అత్యాచారాలు, గృహ హింసలు మొదలైన క్రూరమైన చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో వన్ స్టాప్ సెంటర్ పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఏ మహిళకు కూడా అన్యాయం జరగకుండా, న్యాయం కోసం మనల్ని సంప్రదిస్తున్న మహిళలకు రక్షణగా, భరోసాగా నిలవాలన్నారు. వన్‌స్టాప్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇచ్చినా తీరు మారకపోతే చట్టప్రకారం ముందుకెళ్లాలన్నారు. మహిళల పట్ల ఎవరు తప్పుచేసినా శిక్షలు అనుభవించాల్సిందేనని చెప్పారు. లీగల్ కౌన్సిలర్లు, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్, బాలల సంరక్షణ అధికారి సురేష్, నోడల్ అధికారి అనూరాధ, లీగల్ కౌన్సిలర్ ప్రియాంక, వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ షేక్.షెహనాజ్, కౌన్సిలర్ ప్రశాంతి, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్ దుర్గా, శిశుగృహ మేనేజర్ లక్ష్మి, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఇక నాణ్యమైన కరెంటు



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త** : రాష్ట్రంలోనే మొట్టమొదటిగా నెల్లూరు రూరల్ లో పూర్తి చేసుకున్నాం. 10వ తేదీ ఉదయం 10 గంటలకు కోడూరుపాడులో స్థానిక రైతులతో కలసి ప్రారంభిస్తా. స్థానిక రైతులే ప్రారంభకులు. నేటి ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చినతరువాత ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేందుకు 3ఫేజ్ మరియు 24 గంటల కరెంటు కోసం 9,139 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రమంతటా కూడా కరెంటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా నెల్లూరు రూరల్ లో పనులు పూర్తిచేశాం. 10వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రజలకు అంకితం చేయబోతున్నాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. కోట్లాదిమంది ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో 18 గ్రామాలు, 3 డివిజన్లలో షుమారు 80వేల మంది ప్రజలకు కరెంటు కష్టాలు తీర్చే అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఖిచంద్రన్న విద్యుత్ వెలుగులుఖి పేరుతో 10వ తేదీ ప్రజలకు అంకితం ఇవ్వబోతున్నాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

## అక్రమ గోవుల రవాణాపై పోలీసుల దాడులు

- సీజ్ చేసిన వాహనం





**కోవూరు, నవంబర్ 7 ప్రభాతవార్త** : కోవూరులోని జాతీయ రహదారిలో బుధవారం 15 గోవులతో తరలిస్తున్న కంటైనర్ వాహనాన్ని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి సూచనల మేరకు ట్రైనీ ఎస్సై గోవర్ధన గిరి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 15 వరకు బర్రెలు, ఆవులు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మృగ సంరక్షణ చట్టాలు, అక్రమ రవాణా ఉల్లంగిస్తూ అక్రమంగా వీటిని తరలిస్తున్న పోలీసులు నిర్ధారించి ఈ మేరకు కంటైనర్ వ్యాన్ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ఎంతో కాలంగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ అక్రమ రవాణాకు ఫుల్‌స్టాప్ పడడం పట్ల ఇటు అక్రమ దారుల్లోనూ అటు మధ్యవర్తుల్లోనూ ఆందోళన బయలుదేరింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## సర్వం శివమయం.. కార్తీక మాస వైభవం

రెండో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవానికి భారీగా వచ్చిన భక్తులు
కిటకిటలాడిన వి.ఆర్.సి మైదానం..
వేడుకగా జరిగిన పండరీనాథ్ తులసీదళార్చన





**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** : నగరంలోని విఆర్‌సీ మైదానం భక్తి భావంతో ఉప్పొంగింది. ఆధ్యాత్మిక శోభతో పులకించింది. రెండో రోజు సాయంత్రం అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం సాగింది. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభా ప్రాంగణంలో ఆధ్యాత్మికతను పెంపొందించారు. ముందుగా వి.ఆర్.సి మైదానానికి చేరుకున్న శ్రీ తాండవ కాశీ క్షేత్ర తపోవన మఠాధిపతి సచ్చిదానంద సరస్వతి మహాస్వామి వారికి.. పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారికి, వేమిరెడ్డి కోటారెడ్డి గారికి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా ఈ సందర్భంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు. నాగేశ్వరస్వామికి అభిషేకం చేశారు. అనంతరం పండరీనాథ్ స్వామికి లక్ష మల్లెలు, లక్ష తులసీదళాలతో అర్చనాభిషేకాలు చేశారు.

- లక్షదీపోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నూడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అలాగే టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బిజెపి నాయకులు ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొని స్వామివార్ల ఆశీస్సులు అందుకున్నారు. ముఖ్య అతిథులను వేమిరెడ్డి దంపతులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



## నేడు ఐదు గంటల పాటు విద్యుత్ కోత



**కోవూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని 33 కేవీ సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా కోవూరు మండల పరిధిలోని కోవూరు పట్టణం, గుమ్మలదిబ్బ, పాటూరు, చిన్న పడుగుపాడు, గంగవరం, ఇనమడుగు, జమ్మిపాలెం, లేగుంటపాడు, చెర్లోపాలెం గ్రామాల్లో శనివారం 9 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ పై వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదని, అత్యవసర సమయాల్లో వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని వినియోగదారులకు తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధిపైన అవగాహన



**సీతారామపురం నవంబర్ 7 ప్రభాతవార్త :** జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై సీతారామపురంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలోని విద్యార్దులకు ఆరోగ్యం కేంద్రం సిబ్బంది అవగాహన కల్పించారు. వైద్యాధికారిణి ఎ. స్వప్నారెడ్డి మాట్లాడుతు ఆహారపు అలవాట్ల వలన శారీరక శ్రమ లేనందువలన క్యాన్సర్ విస్తరిస్తుందని మహిళలలో రొమ్ముక్యాన్సర్,సర్వయికల్ క్యాన్సర్, మగవారిలో నోటి క్యాన్సర్, విస్తరిస్తుందని అన్నారు. ఈకాన్సర్‌ని మొదటి దశలో గుర్తిస్తే వందశాతం నయం చేయవచ్చునని అన్నారు. ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ తరపున ఎన్‌సిడి 4 సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు.ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరిస్తామని అన్నారు. వారికి సహకరించి వివరాలుచెప్పాలన్నారు.వారు అనుమానిత క్యాన్సర్ రోగులను గుర్తించి పిహెచ్‌కి పంపాలన్నారు.పిహెచ్ ద్వారా నిర్ధారణ జరిగిన వారికి వైద్యసహాయాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది. విద్యార్దులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం మాత్రమే కాదు స్ఫూర్తి మంత్రం




**నెల్లూరు క్రైమ్, నవంబర్ 7, ప్రభాత వార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను అనుసరించి, స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గేయానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సామూహిక వందేమాతరం గేయాలాపన నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఎస్పీ అజిత వేజెండ్ల వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందేమాతరం కేవలం ఒక గేయం మాత్రమే కాదని, స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్ల మంది భారతీయుల హృదయాల్లో స్ఫూర్తిని రగిలించిన స్ఫూర్తి మంత్రమని పేర్కొన్నారు. దేశం యొక్క స్వేచ్ఛ, ఐక్యత, గర్వం, దేశభక్తికి ప్రతీక అని అన్నారు. యువతరానికి దేశభక్తిని పెంపొందించడంలో, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడంలో ఈ గేయం ఒక శక్తివంతమైన సాధనమని కొనియాడారు. బిపిన్ చంద్రపాల్ వంటి నేతలు ఈ గేయాన్ని దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేశారని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రతి భారతీయుడి హృదయంలో ఇది స్థానం పొందిందన్నారు. పోలీసు బలగాలు కూడా దేశ సేవ, ప్రజా సేవ చేయడంలో ఇందులోని సందేశాల నుండి ప్రేరణ పొందుతామన్నారు. 150వ సంవత్సరోత్సవాన్ని జరుపుకోవడం వల్ల, ఈ గేయం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను గుర్తుచేసుకోవడమే కాకుండా, భవిష్యత్ తరాలకు దానిలో నిహితమై ఉన్న దేశభక్తి మరియు త్యాగం యొక్క విలువలను అందించడం కూడా సాధ్యమవుతుందని తెలిపారు. 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గేయాన్ని అధికారికంగా జాతీయ గేయంగా ఆమోదించిందని గుర్తు చేశారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొని, తమ సుమధుర స్వరాలతో దేశభక్తి తాలూకు ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. అంత క్రితం భరతమాత చిత్రపటానికి ఎస్పీ పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్.సౌజన్య, రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్, ఏఓ చంద్రమౌళి, సిఐలు, ఆర్‌ఐలు, ఇతర అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిపిఓలో పోలీస్ గ్రీవెన్స్ డే



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 7, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారంపోలీసు గ్రీవెన్స్ డే నిర్వహించారు. సిబ్బంది సహేతుకమైన సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల హామీని ఇచ్చారు. సిబ్బంది సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చని, సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది సమస్యల గురించి(ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. వారి సమస్యలను కూలంకుషంగా విని, సాధ్యాసాధ్యాలు పరిశీలించి, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి ఎస్పీ భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులతో ఎస్పీ మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు.

## గుర్తుతెలియని మహిళ మృతి



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 7, ప్రభాతవార్త:** నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శెట్టిగుంట రోడ్డు సెంటర్ వద్ద సుమారు 50 నుండి 55 సంవత్సరాల మధ్య గల ఒక గుర్తు తెలియని మహిళ మూర్ఛ వ్యాధితో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలు పసుపు, గులాబీ, ఆకుపచ్చ రంగు డిజైన్ ఉన్న చీర, లైట్ గ్రీన్ బ్లౌజ్ ధరించి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుచున్నదని, గుర్తు తెలియని మృతురాలి ఫోటో ఎవరైనా గుర్తించిన నవాబ్ పేట సి.ఐ. 9440796306 నెంబర్‌కి తెలియ పరచాలని కోరారు.

## క్యాన్సర్‌పై విజయం; స్క్రీనింగ్‌తోనే సాధ్యం




**కలిగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త;** క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగుతోనే సాధ్యమని కలిగిరి పిహెచ్‌సి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి తెలిపారు. శుక్రవారం కలిగిరి ప్రాథమిక వైద్య కేంద్రం ఆవరణంలో జాతీయ క్యాన్సర్ అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి గీతారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే ఆ అవసేషాలను గుర్తించ వచ్చన్నారు. దీనితో ఆదిలోనే ఈ అవశేషాలు ఉన్నజబ్బు పసిగట్టి నిర్మూలించవచ్చన్నారు.ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌నుండి రక్షణ పొందవచ్చన్నారు. ఈ విషయాలను వైద్య శిబ్బంది గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిదంగా వందేమాతరం గాతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా కలిగిరి ప్రాథమికవైద్యశాల అధికారులు ,శిబ్బంది వందేమాతర గేయాన్ని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సాయిలక్ష్మి,పిహెచ్‌యన్ మేరీ, విజయ, మహాలక్ష్మి,నరసయ్య, నారాయణరాజు శిబ్బంది పాల్గొన్నారు.

## ఖైదీలు మంచి ప్రవర్తనతో నడుచుకోవాలి




**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఖైదీలు మంచి ప్రవర్తనతో నడుచుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని కావలి సీనియర్ సివిల్ జడ్జి ఏ.గీత వాణి తెలియజేశారు.కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో కావలి సబ్ జైలు నందు శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతా వాణి పాల్గొని మాట్లాడారు ఖైదీ లు చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా వుండాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఖైదీలకు ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్య క్రమంలో లీగల్ ఎయిడ్ మెంబరు ఐ.సాయి ప్రసాద్, జైలు సూపరిడెంట్ చిన సుబ్బయ్య.లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతాన్ని ఆలపించిన అధికారులు



**సంగం నవంబర్ 7 ప్రభాతవార్త :** సంగం తహసిల్దారు కార్యాలయంలో ఘనంగా 150వ వందేమాతరం వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సోమ్లానాయక్, సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, టిడిపి మండలాధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, ఏపిఎం రవిశంకర్‌రెడ్డి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతం 150వ వార్షికోత్సవ వేడుకలు



**కోవూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వందేమాతరం జాతీయ గీతం 150 వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ జాతీయ గీతం వందేమాతం స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. వందేమాతరం ఒక జాతీయ గీతం మాత్రమే కాదని, అది ఒక దేశభక్తి గేయాన్ని మరిపిస్తుందన్నారు. యావత్ భారత జాతిని సంఘటితం చేసి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో వందేమాతం కీలకభూమి పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, సీనియర్ అసిస్టెంట్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ రాధ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు బెల్లంకొండ విజయ్‌కుమార్, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## జాతీయ విపత్తుగా పరిణమించిన కాన్సర్ వ్యాధి




**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** మన దేశంలో క్యాన్సర్ వ్యాధి ఒక జాతీయ విపత్తుగా పరిణమించిందని రోటరీ క్లబ్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మాధవరెడ్డి తెలియజేశారు.జాతీయ కాన్సర్ వ్యాధి అవగాహనా దినం సందర్భంగా శుక్రవారం కావలి రెడ్ క్రాస్ భవనంలో సెమినార్ నిర్వహించారు. రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎలక్ట్) డాక్టర్ కె.మాధవరెడ్డి మాట్లాడారు 2016 వ సంవత్సరం నుండి నవంబర్ 7వ తేదీని కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో జాతీయ కాన్సర్ అవగాహనా దినంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఆహారపు అలవాట్లు, పొగాకు వినియోగంతో కాన్సర్ వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తుందని అన్నారు. కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ. రమేష్ రెడ్డి మాట్లాడారు త్వరలో కావలి రెడ్ క్రాస్ సహకారంతో, కాన్సర్ వ్యాధి నిరోధక వాక్సినేషన్ కార్యక్రమం చేపడుతున్నామని చేశారు నెల్లూరు రెడ్ క్రాస్ హాస్పిటల్ కోఆర్డినేటర్ కలికి శ్రీహరి రెడ్డి మాట్లాడారు కావలి ప్రాంత ప్రజలకు కాన్సర్ వ్యాధి చికిత్స అందుబాటులోకి తెస్తామని అన్నారు.కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు కాన్సర్ వ్యాధిపై అవగాహనే వ్యాధి నివారణకు తొలి మెట్టు అన్నారు. తొలి దశలోనే కాన్సర్ నిర్ధారణ జరిగితే చికిత్స సులభమని అన్నారు. కావలిలో రాబోవు మూడు,నాలుగు నెలలలో కావలి పట్టణంలో కాన్సర్ వ్యాధి అవగాహన,నిర్ధారణ,నివారణ కేంద్రం ప్రారంభిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి. రవిప్రకాష్,వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి,పాలకమండలి సభ్యులు గొట్టిపాటి మనోరమ, బెజవాడ ప్రసన్నకుమార్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మనోహర్, బియస్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

**కొడవలూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై రెండు వాహనాలు ఢీకొన్న సంఘటన నార్త్ రాజుపాలెం తపతోపు గేటు వద్ద చోటు చేసుకుంది. వివరాలు రోజు లాగానే నెల్లూరు నుండి టాటా మ్యాజిక్ వ్యాన్లో ఉపాధ్యాయునిలు రామతీర్థం కు ప్రయాణం చేస్తున్న క్రమంలో అటుగా వెళుతున్న కారు వ్యాన్ను వెనుక వైపు ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలు, ముగ్గురికి స్వల్ప గాయాలు అయినాయి. చికిత్స నిమిత్తం హాస్పిటలకు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాట్సాఫ్ మనమిత్రపై ప్రజలకు అవగాహన



**రాపూరు,నవంబరు 7, ప్రబాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో రాష్ట ప్రభుత్వం పౌరసేవలను సులభతరం చేసేందుకు తీసుకువచ్చిన వాట్సాఫ్ మనమిత్రపై శుక్రవారం రాపూరులో యంపీడీఓ భవాని సచివాలయం సిబ్బందితో కలసి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.వాట్సాఫ్ మనమిత్రను ఎలా ఉపయోగించాలి ఇందులో ఎన్ని రకాల సేవలనుఎలా పోందాలి అన్న విషయాలతో కూడిన కరపత్రాలను వారికి పంపిణీ చేశారు. యంపీడీఓ మారెళ్ల భవాని మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాఫ్ మనమిత్ర ద్వారా అన్ని రకాల సర్టిపికేట్లు కార్యలయాలకు వెల్లకుండానే ఇంటి వద్దనే మొబైల్ ఫోన్‌లోని వాట్సాఫ్ ద్వారా పోందవచ్చని వివరించారు. ఈమె వెంట వెల్ఫేర్ అసిస్టెంట్ వరుణ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వందేమాతర సంబరాలు



**రాపూరు,నవంబరు 07 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెల మడుగు వద్ద వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య ఆధ్వర్యంలో వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఇందులో బాగంగా కళాశాలలోని ప్రథమ,ద్వితియ,తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు,ఆధ్యాపకులు, ఒకేసారి ముక్తకంఠంతో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గోన్నారు.

## రాపూరులో వందేమాతర సాముహిక గీతాలాపన




**రాపూరు,నవంబరు 7ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని పోలీస్ స్టేషన్‌లో వందేమాతరం సామూహిక గీతాలాపన ఎస్ఐ వెంకట రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సి.వి.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి సామూహికంగా వందేమాతర గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట రాజేష్ మాట్లాడుతూ బకించంద్ర ఛటర్జి ఈ వందేమాతర గీతాన్ని రచించి 150 అయ్యిందన్నారు. ప్రజలలో దేశ భక్తి పెంపోం దించేందుకు, ప్రజలందరు కలసి వుండేందుకు ఈ గీతాన్ని రచించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ కళాశాల ఆధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు,పోలీసు సిబ్బంది వున్నారు.

## శివాశీసులతో కార్తీకమాస లక్ష దీపోత్సవం



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త –వైద్యం :** కార్తీకమాసం సందర్భంగా ప్రజలకు కార్తీకమాస ఫలితాలను అందించేందుకు కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులకు పరమేశ్వరుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. కార్తీకమాస లక్ష దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆయన పాల్గొని పండరీనాథ్ , నాగేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల క్షేమం కోసం ఇంతటి మహాకార్యాన్ని నిర్వహిస్తున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు శివ పార్వతుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. గత పదేళ్లుగా ఎంతో వైభవోపేతంగా కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను ప్రశంసించారు. ఇంత వైభవోపేతంగా జరిగే కార్యక్రమం మరొకటి లేదని ఆయన వ్యాఖ్యానించారు. కాబట్టి ప్రతి ఒక్కరు కార్తీకమాస లక్ష దీపోత్సవంలో పాల్గొని శివాశీసులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.

## వైభవంగా కార్తీక శుక్రవారం పూజలు



**కోవూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక శుక్రవారం సందర్భంగా ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, మురళిస్వామి, వంశీస్వామి, సాయి స్వామి, శేఖర్ స్వామి, శ్రీనివాసులు స్వామి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా వందేమాతరం 150వ ఆవిర్భావ దినోత్సవం



**సైదాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, రక్షణ నిలయం, ప్రభుత్వ పాఠశాలలో 150వ వందేమాతరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ప్రాంతంలో విద్యార్థులు వందేమాతరంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎం.సుభద్ర విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై కాంతికుమార్, ఆర్ఐ ప్రదీప్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీ



**సంగం నవంబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సంగంలో క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని పిహెచ్‌సి నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం డాక్టర్ అశోక్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. మత్తుపదార్థాలు వద్దు, సిగిరెట్ వద్దు, గుట్కాతింటే గుటక్కు మంటావు, ఇలా పలు హెచ్చరికలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకోవడం ,నిత్యం కొద్దిసేపు నడవడం, యోగా వంటివి చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ సూచించారు.ఈకార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బంది, సూపర్‌వైజర్లు, ఎఎంఎంలు,వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తికి చిహ్నం వందేమాతరం

**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త –వైద్యం :** భారత స్వాతంత్ర్య పోరాటంలో అందరిని ఏకం చేసిన గేయం వందేమాతరం అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వందేమాతరం గేయం దేశ చరిత్రలో ఒక విప్లవమని పేర్కొన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యావత్ జాతిని ఏకం చేసిన సమర నినాదానికి 150 ఏళ్లు పూర్తవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య కాంక్ష రగిల్చడంలో వందేమాతరం గేయం ప్రాధాన్యత ఎంతో ఉందని చెప్పారు. ఎందరో త్యాగధనుల నోటి వెంట పలికిన వందేమాతరం వారి స్ఫూర్తిని ఆశయాలను నిత్యం మననం చేస్తోందని చెప్పారు. సమాజంలో నేటికి ఈ వందేమాతరం స్ఫూర్తి అవసరమన్న ఆయన భాషలు వేరైనా మనదంతా ఒకటే జాతి అన్న విషయాలను స్పురణకు తెస్తోందని ప్రతి ఒక్కరూ కలసిమెలిసి దేశ సమగ్రాభివృద్ధిలో భాగం కావాలన్నారు.

## ఎస్పీని సన్మానిరచిన ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త –వైద్యం :** ఆంధ్రప్రదేశ్ బహుజన ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ హెచ్-235 -2023 నెల్లూరు జిల్లా బహుజన ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ నూతనంగా ఎన్నుకోబడినందున సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ నెల్లూరుని నూతన కమిటీ సభ్యులు కలిసి పరిచయ కార్యక్రమం చేసుకొని ఎస్పీని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు రీజనల్ ప్రెసిడెంట్ పి.విజయ్ కుమార్, రీజనల్ సెక్రటరీ బి.వినోద్ రీజనల్ ట్రెజరర్ అండ్ పెంచల ప్రసాద్, బి.సుబ్రహ్మణ్యం, ఏఈ టెలిగ్రాం, బి.బాలరాజు, పి.కొండయ్య, పి.ప్రసన్న కుమార్ మరి కొంత మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్



**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా కావలి పట్టణ ప్రజలకు సేవలు అందించిన సందర్భంగా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తుఫాన్ ఫైటర్ అవార్డు అందుకున్న శుభసందర్భంగా శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను దృశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే దగుమటి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ని అభినందించడం జరిగింది.ఆయన వెంట మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో కోనసాగుతున్న అన్నప్రసాదాలు పంపిణీ



**రాపూరు,నవంబరు07ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా 23వ రోజైన శుక్రవారం భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మద్యాహ్న బిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశధీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయదాతలుగా రాపూరు కాపువీదికి చెందిన బత్తిన వేణుగోపాల్ రెడ్డి వారి ధర్మపత్ని రాజేశ్వరి, బత్తిన విష్ణువర్ధన్ రెడ్డి, వారి ధర్మపత్ని సుజాత,తాతిరెడ్డి కోండా రెడ్డి వారి ధర్మపత్ని ప్రణతీలు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప,గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులు స్వామి వారి భిక్ష స్వీకరించారు. స్వాములకు భిక్ష దాతలకు ఆలయ అర్చక స్వామి రాముమిశ్ర స్వామి వారి తీర్థ ప్రసాదాలను, వేదమంత్రాలతో అశీర్వచనాలు ఆందజేశారు.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు



**అల్లూరు,నవంబర్ 7,ప్రభాతవార్త:** వందేమాతరం జాతీయ గీతాన్ని ఏర్పాటు చేసుకొని 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం అల్లూరు ఎంపీడీవో కార్యాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ఎంపీడీవో రజనీకాంత్ డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆశావర్కర్లు తో కలసి ర్యాలీగా బయలుదేరి మానవహారం నిర్వహించి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డి డి ఓ వరప్రసాద్. ఎంఈఓ రవీంద్ర. తెలుగుదేశం నాయకులు బండి శ్రీనివాసులు రెడ్డి. అలగర రమణయ్య. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది. విద్యార్థులు. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు



**బుచ్చి, నవంబర్ 7, ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డి పాళెం శ్రీగోపాలకృష్ణయ్య పాటశాలలో శుక్రవారం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా విద్యార్దులందరు కూడా ఆగేయాన్ని ఆలపిస్తు జాతీయ జెండాలతో దేశ భక్తి భావనతో చక్కటి ప్రద ర్శన చేశారు.ఈ సందర్బంగా పాఠశాల కరస్పా ండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు మన జాతీయ గేయం వందేమాతరం, స్వాతం త్రోద్య మంలో ప్రముఖపాత్ర వహించిందిని చెప్పారు. దీని రచయిత బంకించంద్ర చటర్జీ.ఈ స్పూర్తివంతమైన గేయాన్ని ఈ నాటి తరం ఆలపిస్తు మన దేశాన్ని ఒక శక్తివంతమైన ఆదర్శవంతమైన దేశంగా తయారు చేయాడానికి మనమందరం కలిసికట్టుగా ప్రయత్నం చేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేఖ,ఉపాధ్యాయులు విద్యార్దులు ఉత్సహంగా పాల్గోన్నారు.

## లుంబిని విద్యాలయంలో వందే మాతరం ఆవిర్బావ వేడుకలు



**చేజర్ల, నవంబర్ 7, ప్రభాతవార్త :** వందేమాతరం గీతం ఆవిర్బవించి 150 ఏళ్ళు పూర్తి అయిన సందర్బంగా శుక్రవారం చేజర్ల మండలంలోని లుంబిని విద్యాలయం విద్యార్దులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా లుంబిని విద్యాలయం ఆవరణం నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్దులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం లుంబిని యాజమాన్యం మాట్లాడుతు వందే మాతరం గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించినారని తెలిపారు. వందే మాతరం గీతం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే పలు ప్రభుత్వ పాఠశాలలో ప్రార్దనా సమయంలో వందేమాతరం గీతం ఆలపించారు. వందే మాతరం గీతం భారతదేశ ఐక్యమత్యం కు నిదర్శనమని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గోన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**మనుబోలు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మనుబోలు మండలంలోని విద్యుత్ ఉపకేంద్రంలో నిర్వహణ పనులు నిమిత్తం శనివారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ప్రజల అసౌకర్యానికి చింతిస్తున్నామని అందరు సహకరించాలని మండల విద్యుత్ సహాయక ఇంజనీర్ అనీల్‌కుమార్ తెలిపారు.

## స్వాతంత్రోద్యమంలో ప్రేరణ పొందిన వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు



**మనుబోలు, నవంబర్ 7, ప్రభాతవార్త :** అహింసాయుత భారత స్వాతంత్ర సంగ్రామంలో రణ నినాదంగా ఎంతగానో ప్రేరణ పొంది ప్రజలను ఉత్తేజితులను చేస్తు ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యేలా ఉపయోగపడి మన మాతృభూమి గురించి సంక్షిప్తంగా అర్దాన్ని తెలిపే మనజాతీయ గీతమైన వందే మాతరం గీతం ఆవిర్బవించి 150 ఏళ్ళు గడిచిన సందర్బంగా మన జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో శుక్రవారం నాడు వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు.వందేమాతరం గీతాన్ని కార్యాలయం సిబ్బంది సామూహిక గానాలాపన చేశారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ఆర్ఐ అరుణ్‌తేజా మండల సర్వేయర్ అనురూప్, విఆర్ఒలు నాగార్జునరెడ్డి, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, గుణశేఖర్, రాకేష్, బుజ్జయ్య, సచివాలయం సర్వేయర్లు తదితరులు పాల్గోన్నారు.

## సంగం జెడ్పి హైస్కూల్‌లో ఘనంగా స్కౌట్ అండ్ గైడ్స్ ఆవిర్బావ దినోత్సవం



**సంగం నవంబర్ 7 ప్రభాతవార్త :** సంగం జెడ్పి హైస్కూల్‌లో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఆవిర్బావ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు బుజ్జియ్య ఘనంగా నిర్వహించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ చరిత్ర విలువలు మరియు దేశ సేవలో వారి పాత్ర గురించి విద్యార్దులకు వివరించారు. స్కౌట్ అండ్ గైడ్స్ ఉద్యమం కేవలం ఒక సంస్థకాదు ఇదిక్రమ శిక్షణ,సేవ, దేశభక్తి మరియు పౌర బాధ్యతలను నేర్పే ఒక జీవన విధానమని పేర్కున్నారు. దేశ సేవ,ఇతరులకు సహాయం చేయడం రోజుకో మంచి పనిచేయడం అనే సూత్రలను ప్రతి ఒక్కరు తమ జీవితంలో పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్కౌట్ విద్యార్దులు పాల్గోన్నారు.

## యూరియా సమస్యను పరిష్కరించాలని ఎమ్మేల్యే సోమిరెడ్డికి రామిరెడ్డి వినతి



**మనుబోలు నవంబర్ 7ప్రభాతవార్త :** యూరియా సమస్యను పరిష్కరించాలని కోరుతు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బిజెపి మండల అద్యక్షులు వాసిరెడ్డి రామిరెడ్డి, నెల్లూరులోని సోమిరెడ్డి కార్యాలయంలో వాసిరెడ్డి రామిరెడ్డి ఆద్వర్యంలో మండల బిజెపినాయకులు యూరియా సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో ఆయన స్పందించి ఎక్కడ యూరియా సమస్య ఉందో తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిం చేస్తామని హామి ఇచ్చారు. మండల బిజెపి నేతలు,రైతులు ఆయన కు దన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా నేత బోలా శ్రీను కృష్ణారెడ్డి, మైనార్టీనేత అల్లాబాషా తదితరులు పాల్గోన్నారు.

## ఇందుకూరుపేట సహకార బ్యాంక్‌లో వందేమాతరం దినోత్సవం



**ఇందుకూరుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట కోపరేటివ్ బ్యాంకులో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలతో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సీవో మహేష్ కుమార్ మాట్లాడుతూ వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ద్వారా భారతీయులలో ఎంతో స్పూర్తినిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వందేమాతరం గేయానికి విశిష్ట ప్రాధాన్యతతో పాటు ప్రతి ఒక్కరికి దేశభక్తి స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌ను సందర్శించిన ఉదయగిరి డీఎం



**వింజమూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** వింజమూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని శుక్రవారం ఉదయగిరి ఆర్టీసీ డిపో డీఎం రమేష్ కుమార్ సందర్శించారు. బస్టాండ్‌లోని ప్రయాణికులకు అందుతున్న వసతులు సౌకర్యాలను పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రయాణికులు అసౌకర్యానికి గురి కాకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్త వహించాలన్నారు. ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు కుర్చీలు ఫ్యాన్లు ఉన్నాయని బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు చూడాలన్నారు. బస్సు వేళల పట్టికను పరిశీలించి అందుకు అనుగుణంగా బస్ సర్వీసులు తిరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్గో నిర్వాహకులు శ్రీనివాసులు బస్టాండ్ పర్యవేక్షకులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్మీ ఉద్యోగి ఇంట్లో చోరీ



**వింజమూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** వింజమూరులోని బాలాజీ నగర్ నందు నివాసముంటున్న ఆర్మీ ఉద్యోగి మంతు వెంకటేశ్వర్లు ఇంట్లో చోరీ జరిగిందని బాధితులు తెలిపారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు మంతు వెంకటేశ్వర్లు బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు గత ఆదివారం వైజాగ్ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున స్వగృహానికి చేరుకున్నారు. రాగానే ఇంటి ప్రధాన ద్వారం పగలగొట్టి ఉండటం గమనించి లోపలికి వెళ్లి చూడగా పది వేల రూపాయలు నగదు రూ.250 గ్రాములు వెండి రెండు మొబైల్ ఫోన్లు చోరీకి గురైనట్లు గుర్తించామని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి చోరీ జరిగిన ఘటనను పరిశీలించారు. ఈ విషయంపై ఎస్సై మాట్లాడుతూ చోరీ జరిగిన విషయంపై ఫిర్యాదు ఇవ్వాలని కోరగా బాధితుడు తనకు కేసు అవసరం లేదని తెలిపారని తెలిపారు.

## వందేమాతరం గీతం దేశ సమైక్యతకు స్పూర్తి



**నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 7, ప్రభాతవార్త :** నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎన్ఎస్ అనూష అధ్యక్షతన వందేమాతరం గీతాలాపన కార్యక్రమం వేడుకగా జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచనలతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ అనూషతో పాటు కార్యాలయ ఏవో నిర్మలానంద బాబా, నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీ మాలిక్, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, పాలిటెక్నిక్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎన్ఎస్ అనూష మాట్లాడుతూ వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక సారి ఆ గీతం యొక్క విశిష్టత ప్రతి ఒక్కరిలో మరో మారు స్పూర్తిని నింపాలన ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశానుసారం గీతాలాపన కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకోవడం జరిగిందన్నారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం మాతృభూమిపై మమకారం, స్వాతంత్రోద్యమ స్పూర్తిని, దేశ సమైక్యతను చాటిందని వివరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో నిర్మలానందబాబా మాట్లాడుతూ ఆనాడు దేశ సమైక్యతకు, స్వాతంత్ర సమరయోధులకు వందేమాతరం గీతం స్పూర్తినిచ్చిందన్నారు. నేటికి ఆ గీతం అందరికి స్పూర్తిదాయకమని వివరించారు. వందేమాతరం గీతాలాపన బ్రిటీష్ వారి గుండెల్లో భయాన్ని నింపి, మన దేశానికి స్వాతంత్రం సిద్ధించేందుకు ఎంతగానో ఉపకరించిందన్నారు. ఎన్ని తరాలు మారినా మన దేశంలో వందేమాతరం గీతం ప్రజల్లో చిరస్థాయి నిలిచిపోయి స్పూర్తిని నింపుతుందన్నారు. కార్యక్రమం అనంతరం ఆర్డీవో కార్యాలయ సిబ్బంది అందరికి స్వీట్లు పంచి పెట్టారు. వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అందరికి ఆర్డీవో ధన్యవాదాలు తెలిపారు.

## వేడుకగా వందేమాతరం గీతాలాపన



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం నెల్లూరులోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంఅండ్‌హెచ్ఓ వి.సుజాత అధ్యక్షతన వందేమాతరం గీతాలాపన కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఈ సందృంగా డీఎం అండ్‌హెచ్ఓ వి.సుజాత మాట్లాడుతూ 150 ఏళ్ల చరిత్ర కలిగిన వందేమాతరం గీతం అందరిలో స్పూర్తిని నింపిందన్నారు. ఈ గీతం దేశ సమైక్యతకు చిహ్నంగా నిలిచిందన్నారు. వందేమాతర గీతం యొక్క విశిష్టతను తెలుసుకొని దేశ సమైక్యతకు పాటుపడుతూ వైద్య రంగంలో సిబ్బంది, వైద్యులు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఏటీవో డాక్టర్ ఖాదర్ వలీ, డీపీఎంఓ డాక్టర్ ఎం.రమేష్, డెమో కే.కనకరత్నం, డిస్టిక్ న్యూక్లిస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నిశాంత్‌రెడ్డి, జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశం గర్వించే శుభదినం



**వింజమూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** వందేమాతరం గీతం రచింపబడి 150 సంవత్సరాలు జరిగిన నేపథ్యంలో భారత దేశంలోని ప్రతి ఒక్కరూ గర్వించదగిన శుభదినమని వైద్యాధికారి మాశిలామణి పేర్కొన్నారు. స్థానిక మాశిలామణి వైద్యశాల నందు శుక్రవారం వైద్యాధికారి కే.మాశిలామణి వైద్యశాల నందు శుక్రవారం వైద్యాధికారి కే.మాశిలామణి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బకించంద్ర చటర్జీ ఆనాటి బ్రిటీష్ వారి పాలన పట్ల భారతీయులను చైతన్య కల్పించేందుకు వందేమాతరం గీతాన్ని రచించారన్నారు. మన ప్రధాన నరేంద్ర మోదీ ప్రతి గ్రామంలో పట్టణంలో ప్రభుత్వం కార్యాలయాలలో విద్యాలయాలలో ఈ వందేమాతర గీతాన్ని ఘనంగా ఆలపించారని పిలుపునిచ్చారన్నారు. ఈ గీతం ప్రతి భారతీయుని గుండెలో నిజమైన ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ గేయం ఆలకించేందుకు పేద ధనిక భేదం లేదని ప్రతి ఒక్కరూ ఈ గీతాన్ని ఘనంగా ఆలపించాలని పిలుపునిచ్చారన్నారు. ఈ గీతం ప్రతి భారతీయుని గెండెలో నిజమైన ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ గేయం ఆలకించేందుకు పేద ధనిక భేదం లేదని ప్రతి ఒక్కరూ ఈ గీతాన్ని ఆలపించవచ్చునన్నారు. వందేమాతర గీతాలాపన దినోత్సవం ఒక పండుగగా జరుపుకోవాలని బ్రిటీష్ వారి గుండెల్లో బాకు లాగా ఈ గీతం పని చేసిందని ఆ గీతం వారికి గుండెలను అదే విధంగా చేసిందన్నారు. ఈ గీతం 1000 ఫిరంగి గుండ్ల శక్తి కంటే పది వేల శక్తివంతమైనదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ గీతాన్ని ఆలపించి దేశభక్తిని వ్యక్తపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ హెప్సిబా శాలిని మల్లిఖార్జున్ శాంతి కీర్తి దీనా, ప్రేమలీల, తిరుమలేష్ విజయ్ తదితరులు ఉన్నారు.

## గంగిరెడ్డిపల్లిలో జగనన్న లేఅవుట్ కాంట్రాక్టర్లపై పోలీసులకు ఫిర్యాదు



**ఉదయగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లిలో జగనన్న లేఅవుట్ కాంట్రాక్టర్‌పై లబ్దిదారులతో కలిసి హౌసింగ్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇల్లు నిర్మిం చకుండా కాంట్రాక్టర్లు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు దేవుండ్ల పిచ్చయ్య నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకుండా తప్పించుకు తిరుగుతున్నారు అన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మీ ఏరియాలలో కూడా కాంట్రాక్టర్లు ఈ విధంగానే చేస్తారా అని లబ్దిదారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి. కొన్ని అయితే బేస్ మట్టం లెవల్ మాత్రమే పూర్తి చేశారు. కొన్ని అసంపూర్తిగా నిలిచిపోయాయి. లబ్దిదారులు బిల్లు శాంక్షన్ చేశారని లబ్దిదారులు చెందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మెప్మా కార్యాలయంలో వందేమాతరం 150 సంవత్సరాలు



**నెల్లూరు సిటీ, నవంబర్ 7, ప్రభాతవార్త :** భారత రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకువ ందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెప్మా కార్యాలయంలో సిబ్బంది వందేమాతరం గీతాన్ని శుక్రవారం ఆలాపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకించంద్ర ఛటర్జీ రచించిన ఈ వందేమాతరం గేయాన్ని ఆనందమట్ అనే నవల నుంచి సేకరించారని 1875వ సంవత్సరంలో దీన్ని రచించడం జరిగింది అన్నారు. 1896వ సంవత్సరం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మీటింగ్లో దీన్ని మొట్టమొదటిసారిగా ఆలపించడం జరిగింది అని తెలియజేశారు.

## ఉపరవాణా శాఖ కార్యాలయంలో వందేమాతరం



**ఆత్మకూరు, నవంబరు 7, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని ఉపరవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం వందేమాతరం దినోత్సవ కార్యక్రమాన్ని ఎం.వి.ఐ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. వందేమాతరం గీతం రచించి, ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాములు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో వందేమాతరం గీతం ఆలపించి గౌరవ వందనం చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ కాంప్లెక్స్ షాపుల నిర్వహకులుకు న్యాయం చేయండి



**కందుకూరు నవంబరు 7, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కాంప్లెక్స్‌లో షాపులు నిర్వహకులుకు న్యాయం చేయాలని పలువురు శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి వినతిపత్రం అందచేశారు.వ్యాపారులుతోపాటు మొబైల్ షాపులు యునియన్ నాయకులు ఎమ్మెల్యేని ఆయన కార్యాలయంలో కలిశారు. బిఎస్ఎన్ఎల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో మొత్తం 10 షాపులు ఉండగా అందులో 4 షాపులు మొబైల్ షాపులు ఉన్నాయన్నారు.అయితే గత మూడు రోజుల క్రితం మున్సిపల్ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్‌కు తాళం వేయడంతో తాము రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల అద్దెలు సక్రమంగా చెల్లిస్తున్నామని చెప్పారు.అడ్వాన్సుగా రూ.3లక్షల నుండి రూ.5 లక్షల వరకు సబ్‌లీజుదారుడైన ఓ వైసిపి నాయకుడుకి ఇచ్చామని తెలిపారు.షాపులు మూసివేయడంతో తమ పరిస్థితి ఏమిటో అర్ధం కావడం లేదని ఎమ్మెల్యే వద్ద వాపోయారు.ఇందుకుస్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు విచారించి బాధి తులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల స్థలాలు భవనాలలో వ్యాపారాల నిర్వ హణకు నిబంధనలను పాటించాలన్నారు. బిఎస్ఎన్ఎల్ యాజమాన్యానికి లీజుదారుడుకు మధ్య జరిగిన నిబంధనల్లో విభేదాలు పొడచూపినట్లు ఆరోపించారు.తద్వారా తాము నష్టపోతున్నామని న్యాయం చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

## విజన్ యాక్షన్ ప్లాన్ సెంటర్ ప్రారంభంచిన ఎమ్మెల్యే



**కందుకూరు నవంబరు 7 ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలుకు కృషి చేయాలని స్దానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడపించాలని ఆయన అధికారులకు సూచించారు .కందుకూరు ఎంపీడీవో రత్నజ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన కార్యాలయ ఆవరణలో 'విజన్ యాక్షన్ ప్లాన్ సెంటర్' ను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్రే ద్యేయంగా విజన్ -2047 డాక్యుమెంట్ రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎంపిపి ఇంటూరి సుశీల,ఎంపీడీవో రత్న జ్యోతి, యంగ్ ప్రొఫెషనల్ అనిల్ కుమార్ మరియు విజన్ స్టాప్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కొండబిట్రగుంట కు దేవాదాయ శాఖ మంత్రి రాక

**బిట్రగుంట నవంబర్ 7, ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం కు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం. రామనారాయణ రెడ్డి శనివారం విచ్చేయనున్నారు. దేవాలయ ప్రాంగాణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, దాతల సహకారం తోను, దేవాదాయ, ధర్మదాయ శాఖ నిధులతో నిర్మించే పనులకు ఆయన శిలాఫలకలు ఆవిష్కరణ చేయనున్నారు. ఈ కార్యక్రమం లో కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకట కృష్ణారెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు

## బోగోలు లో కోటిసంతకాల సేకరణ



**బిట్రగుంట నవంబర్ 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో బోగోలు మండలం బోగోలు గ్రామపంచాయతీ లోని మణికంఠ నగర్ నందు శుక్రవారం మెడికల్ కాలేజీ లను ప్రైవేటికరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉద్యమంలా 3వ వార్డులో కోటి సంతకాల కార్యక్రమం



**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి సూచనలతో కావలి 3వ వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో శుక్రవారం కావలి 3వ వార్డునందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉద్యమంలా జరిగింది.ఈ కార్యక్రమం లో వార్డ్ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సంతకాలు చేపట్టడం జరిగింది.అనంతరం మండలి కృష్ణారావు మాట్లాడారు పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా మెడికల్ కళాశాలలను స్థాపించడం జరిగిందని తెలియజేశారు. ఈ మెడికల్ కళాశాలల ను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నందున దానికి నిరసనగా కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వార్డ్ ప్రజలు సంతకాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు,షేక్.నాయబ్ రసూల్,ఇనమడుగు శివరామిరెడ్డి,ఇనమడుగు పద్మనాభరెడ్డి,షేక్ ముస్తాక్,కల్వకురి శ్రీనివాసులు,అష్రఫ్ అలీ,షేక్.తౌహీద్,వరికూటి నాగేశ్వరరావు, మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలవల్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** కావలి పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పాలవల్లి పద్మనాభరెడ్డి గత కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందిన సందర్భంగా ఆ సమయంలో అమెరికా పర్యటంలో ఉన్న కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం కావలి వైకుంఠపురం లోని పాలవెల్లి పద్మనాభరెడ్డి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వంగవీటి నరేంద్ర ను మర్యాద పూర్వకంగా కలిసిన దామిశెట్టి



**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** వైఎస్సార్సీపీ ఇంటిలెచువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర ని విజయవాడ లోని నరేంద్ర కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను దృశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఆయనతో భేటీ రావడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ నాయుడు మాట్లాడారు నరేంద్ర తో పార్టీ బలోపేతానికి కలసికట్టుగా చేయవలసిన కృషి గురించి, అదేవిధంగా సామాజికంగా కాపులకు అండగా ఉండటం తద్వారా వారిని పార్టీ కి దగ్గరచేసి రాబోయే 2029 ఎలక్షన్ లలో వై యస్ జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి ని చేయటానికి మనవంతు చేయవలసిన కృషి గురించి చర్చించటం జరిగింది అని తెలియచేశారు. అనంతరం వంగవీటి నరేంద్ర మాట్లాడారు సీనియర్ కాపు నాయకులు దామిశెట్టి శ్రీనివాసనాయుడు స్వర్గస్తులైనందున అనివార్య కారణాల వల్ల రాలేకపోయానని కుటుంబ సభ్యులు అందరూ ధైర్యంగా ఉండాలని తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది.

## వందేమాతర గీతం బృందగానం చేసిన ఆర్టీసీ కార్మికులు



**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుల రణ నినాదం వందేమాతరం అని నెల్లూరు జిల్లా ప్రజా రవాణాధికారి షేక్.షమీమ్ పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో గ్యారేజ్ లో వందే మాతరం 150 సంవత్సరాల పండుగను నిర్వహి ంచారు. ఆర్టీసీ కార్మికులు వందేమాతర గీతాన్ని బృందగానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రజా రవాణాధికారి షేక్. షమిమ్ మాట్లాడారు ఎందరో మహానుభావుల త్యాగ ఫలంతో మనం స్వేచ్ఛ, స్వాతంత్రాలను అనుభవిస్తున్నామని, హక్కులను పొందడంతో పాటు, బాధ్యతలను విస్మరించరాదని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ, స్వాతంత్రోద్యమంలో బంకిమ్ చంద్ర చటర్జీ వ్రాసిన వందేమాతరం గీతం ప్రభావాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్ ) యం కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ )బి.మల్లికార్జున, బస్టేషన్ మేనేజర్ యం.రామకృష్ణ, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వి.ఎస్.యు అంతర్ కళాశాలల క్రీడా పోటీలు



**కావలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళల పోటీలు కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివా సులు,రిజిస్టర్ డాక్టర్ కె.సునీత లు ప్రారంభి ంచడం జరిగింది. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్ర మానికి విక్రమసింపు యూనివర్సిటీ కావలి ప్రిన్సిపాల్ చిలు మూరు శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాసులు మాట్లాడారు చదువుతోపాటు ఆటలు శారీరకంగా మరియు మానసికంగా వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయని తెలియజేశారు.రిజిస్టర్ డాక్టర్ సునీత మాట్లాడారు మహిళలు క్రీడల్లో బాగా రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ టోర్నమెంట్లో నందు 16 కళాశాలల నుంచి 300 మంది మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ నందు వాలీబాల్ ,బాల్ బ్యాడ్మింటన్, కోకో ,హ్యాండ్ బాల్ ,మరియు చెస్ నిర్వహించడం జరిగినది. క్రీడలు ఉత్కంఠ భరితంగా సాగాయి. కార్యక్రమంలో టోర్నమెంట్ పరిశీలకులుగా అమ్మాజీ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చేవూరు మణికంఠ మరియు వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

